క్లుప్తంగా

బడ్జెట్ ప్రణాళిక తయారీపై ఉపాధ్యాయులకు శిక్షణ



దెందులూరు ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈఓ

దెందులూరు: ఉపాధ్యాయులు 2024-2025, 2025-2026 సంవత్సరాలకు యాన్యువల్ వర్క్‌ప్లాన్ బడ్జెట్‌ను ఎంఈఓ కార్యాలయానికి అందజేశారని మండల విద్యాశాఖాధికారి ఏవీఎస్‌వీ ప్రసాద్, కే. అమ్మాజీ అన్నారు. శనివారం ఎంఈఓ కార్యాలయంలో వర్క్‌షాపు నిర్వహించారు. బడ్జెట్ ప్రణాళిక ఎలా తయారు చేయాలి అనే అంశంపై రిసోర్స్ పర్సన్ మేధినరావు పాలెం హెచ్‌ఎం సీతారామయ్య ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాండురంగస్వామి ఆలయంలో ఉత్సవాలకు శ్రీకారం



చేబ్రోలులో ఉత్సవాలకు పందిరి రాటపాతి శ్రీకారం చుడుతున్న బొమ్మిడి అప్పారావు

ఉంగుటూరు: చేబ్రోలులో రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆలయం 33వ కార్తీక మాసోత్సవాలను శనివారం పందిరి రాటపాతి ప్రారంభించారు. బొమ్మిడి అప్పారావు జయలక్ష్మి దంపతులు, చిట్టూరి సత్యనారాయణ రామలక్ష్మి దంపతులు, ఆకుల నాగేశ్వరరావు సూర్యాకాంతం దంపతులు స్వామివారికి పూజలు చేశారు. ఈనెల 21వతేదీ వరకు ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు వెల్లడించారు.

నిరంతర సాధనతో ఉత్తమ ఫలితాలు

దెందులూరు: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో నిరంతర సాధనతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని లయన్ అబ్బూరి సూర్యనారాయణ శనివారం అన్నారు. శనివారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్ఎల్ఎన్‌వీజీ శర్మ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, కెరీర్ గైడెన్స్‌పై లయన్ ఉమాకిరణ్, జిల్లా చైర్మన్ భాస్కర్ రాము అవగాహన కల్పించారు.

దుర్గమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

భీమడోలు: స్థానిక రావిచెట్టు ఏరియా అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక కోదండ రామాలయం వద్ద గల కనకదుర్గమ్మవారి ఆలయంలో రెండు దశాబ్దాలుగా దసరా వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అన్న సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, స్పెషల్ ఏపీపీ ఆళ్ల శ్రీనివాసరావు, నిర్వాహకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా బంగారంతో సూక్ష్మ కళాకృతులు



సూక్ష్మ పరిమాణంలో తయారు చేసిన చంద్రయాన్-3 విక్రమ్ రోవర్, ప్రపంచ కప్



పేరూరి కృష్ణ, మైక్రో ఆర్టిస్ట్, స్వర్ణకారుడు

గణపవరం: అతి తక్కువ పరిమాణం బంగారంతో సూక్ష్మ వస్తువులను తయారు చేస్తూ అందరితో ఔరా అనిపించుకుంటున్న గణపవరానికి చెందిన స్వర్ణకారుడు, సూక్ష్మ కళాకారుడు పేరూరి కృష్ణ మరోసారి తన నైపుణ్యాన్ని ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. 300 మిల్లీగ్రాముల బంగారంతో బియ్యపు గింజ కన్నా తక్కువ పరిమాణంలో ప్రపంచ కప్‌ను తయారు చేశారు. ఈనెల 19వ తేదీ ఆదివారం ఇండియా, ఆస్ట్రేలియా దేశాల జట్ల మధ్య హోరాహోరీగా జరుగనున్న ప్రపంచ కప్ క్రికెట్ ఫైనల్స్‌లో భారత విజయాన్ని సాధించి, ప్రపంచ కప్‌ను సాధించాలని ఆకాంక్షిస్తూ, ముందుగా 300 మిల్లీ గ్రాముల బంగారంతో 24 గంటల పాటు శ్రమించి తాను తయారుచేసిన సూక్ష్మ స్వర్ణ ప్రపంచ కప్‌ను భారత జట్టుకు బహూకరిస్తున్నట్లు కృష్ణ తెలిపారు. పేరూరికృష్ణ గతంలో అనేక సూక్ష్మకళాకృతులను తయారుచేసి ప్రశంసలు అందుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- సూర్యరావుపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజలకు పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఏపీ ఫాస్టర్స్ ఫెడరేషన్ నాయకులు

పెదవేగి : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. శనివారం రాత్రి పెదవేగి పంచాయతీ శివారులో, గార్లమడుగు పంచాయతీ పరిధిలోని సూర్యరావుపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా కుటుంబాలకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకి సాగారు. పేదలందరికీ మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, మహిళలు హారతులు, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఇంటింటికీ వెళ్లి ప్రజా అవసరాలను, సమస్యలను, పథకాల అమలు తీరుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగ మేళాల ద్వారా నిరుద్యోగులకు జీవనోపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి హామీ ఇచ్చారు. అర్హులకు పథకాలు అందకుంటే వివరాలు సేకరించి వారికి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు, వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, పెదవేగి ఎంపీపీ తాతా రమ్య, పెదవేగి సొసైటీ చైర్ పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, తాతా సత్యనారాయణ, కొనకళ్ళ వెంకటేశ్వరరావు, కన్నెబోయిన శ్రీను, తాతా నాగమురళి, పరసా పద్మారావు, తాతా మాణిక్యాలరావు, తాతా కొండలరావు, కన్నెబోయిన రామస్వామి, రాజులపాటి చిన్న, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, మెట్లపల్లి సూరిబాబు, ఎంపీటీసీ మేక రంగారావు, పొన్నూరి రమణ, పామర్తి నాగరాజు, కన్నెబోయిన రాంబాబు, పంది కృష్ణ, గద్దె రాంబాబు, గారపాటి రమేష్, పరిమి శివ నాగరాజు, నెరుసు ధర్మరాజు, గొల్ల మల్లేశ్వరరావు, యలమంచిలి ప్రవీణ్‌చౌదరి, బి రమణ, మంచిన రాజేష్, జె రామరాజు, తహసీల్దార్.ఎస్ నాగరాజు, ఎంపీడీవో జి రాజ్‌మనోజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వినతుల స్వీకరణ

దెందులూరు: అన్ని శాఖల అధికారులు స్పందన, ఎమ్మెల్యే కార్యాలయ వినతులపై స్పందించి సత్వర న్యాయం చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచించారు. గ్రామాల్లోని ప్రజలు వివిధ సమస్యలపై పరిష్కారం కోసం ఇచ్చిన వినతులను తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు. ఏపీ ఫాస్టర్ ఫెడరేషన్ నాయకులు పెరికే వరప్రసాద్, జీవన్‌కుమార్, ఇతర నాయకులు ఈ నెల 14న ఏలూరులో నిర్వహించనున్న ఫాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్‌కు హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

ఘనంగా ఇరుముడుల ధారణ మహోత్సవం



భీమడోలులో ఇరుముడుల ధారణ మహోత్సవంలో పాల్గొన్న మాలధారులు, కుటుంబ సభ్యులు

భీమడోలు: భీమడోలు శనివారం స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. భీమడోలులోని ప్రసిద్ధి అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ పీఠంలో మండల దీక్షను పూర్తి చేసుకున్న 40 మంది మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడులను ధరించిన మాలధారులు స్వామి దర్శనానికి ఇరుముడులు కట్టుకుని శబరిమలైలోని స్వామి వారి దర్శనానికి తరలి వెళ్లారు. ఆలయ అర్చకులు బృందావనం మధుపవన్ ఆధ్వర్యంలో గణపతి పూజ, ఇరుమడి పూజలు చేసారు. మాలధారుల కుటుంబ సభ్యులు, భక్తులకు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఆలయ గురు స్వామి అల్లూరి రాఘవేంద్రరావు, భక్తులు, గ్రామస్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పూర్తి భద్రత



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం/ ఉంగుటూరు: రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వం పూర్తి భద్రత ఇస్తుందని, ఎంత ఖరీదైన వైద్యమైనా ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శనివారం బువ్వనపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామానికి చెందిన యాతం హరికృష్ణ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.33 లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైద్యరంగాన్ని పూర్తిగా నీరుగార్చిందని, పేదలకు ఖరీదైన వైద్యం అందకుండా చేసిందని, రోగాలు తగ్గించుకోవడానికి ఆస్తులు అమ్ముకుని వీధిన పడిన కుటుంబాలెన్నో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, లక్షల ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీని బలోపేతంచేసి దాదాపు 3,500 రోగాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చి ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఉంగుటూరు మండలం బొమ్మిడి గ్రామానికి చెందిన యాతం హరికృష్ణ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడటంతో దాదాపు ఏడాదిన్నర కాలం ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది రూ.40 లక్షలు ఆస్పత్రి వైద్యానికి ఖర్చు చేశారు. ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు ఈవిషయం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రత్యేకంగా రూ.33 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును శనివారం క్యాంపు కార్యాలయంలో హరికృష్ణ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వాసుబాబు అందజేశారు. ఈకార్యక్రమంలో బొమ్మిడి గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీలు పాడై అస్వస్థతకు గురైన వ్యక్తికి ఆర్థిక సాయం



రంగారావుకు ఆర్థిక సాయం అందిస్తున్న సీఎం జగన్, చిత్రంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : రెండు కిడ్నీలు పాడై అస్వస్థతకు గురైన ఓ నిరుపేద వ్యక్తికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు. పెదవేగి మండలం, లక్ష్మీపురానికి చెందిన గుడ్ల రంగారావు కొద్ది రోజులుగా మూత్రపిండాలు పాడవడంతో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు మేక లక్ష్మణరావు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసి రంగారావు ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తక్షణ సాయంగా రూ.లక్ష చెక్కును అందజేశారు. ఎవ్వరైనా కిడ్నీ దానం చేస్తే, శస్త్రచికిత్స, వైద్యానికి సంబంధించిన పూర్తి ఖర్చు ప్రభుత్వం ద్వారా అందిస్తామని సీఎం జగన్ భరోసా ఇవ్వడంపై బాధిత కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు. తమ బాధను తెలుసుకుని ఆర్థిక సాయాన్ని అందించి, అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి రంగారావు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



భీమడోలు: పూళ్లలో గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేస్తున్న చిన్నారులు



దెందులూరు: సోమవరప్పాడు గ్రంథాలయంలో వ్యాసరచనలో పాల్గొన్న విద్యార్థులు



ఉంగుటూరు: వ్యాసరచన పోటీలో పాల్గొన్న బాలబాలికలు

భీమడోలు: విద్యార్థి దశలో ప్రతి నిమిషం విలువైందని, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారే ఉన్నత స్థితిని పొందుతారని పలువురు వక్తలు కొనియాడారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. తొలుత నిర్వహించిన సమావేశానికి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తుమ్మల ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్, న్యాయవాది పూడి సంపదరావు, సత్యేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యం ఫౌండేషన్ అధినేత బాలనాగు విజయసారథి, పెద్దలు యర్రంశెట్టి ఏడుకొండలు, విద్యార్థులు పాల్గొన్నారు. పూళ్ల శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు డీఎస్‌బీ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల లైబ్రేరియన్ త్రినాథరాజు, అభివృద్ధి కమిటీ సభ్యుడు వీవీఎస్ ప్రభాకరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గుండుగొలను గ్రంథపాలకురాలు జి.నాగమణి ఆధ్వర్యంలో టీచర్ జే.వసంత పర్యవేక్షణలో చిన్నారులకు పద్యాల పోటీలను నిర్వహించారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

దెందులూరు: విద్యార్థులకు నేర్చుకునే విద్యపై ఆసక్తి, నిరంత సాధన, క్రమశిక్షణ కలిగి ఉండాలని చల్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చల్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవరప్పాడు గ్రంథాలయంలో చల్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గిరిజా దేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

పోతునూరు గ్రంథాలయంలో...

గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు, సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలకు సర్పంచ్ బోదుల స్వరూప్, రిటైర్డ్ గ్రంథాలయాధికారి బెజవాడ వరప్రసాద్ బహుమతులను అందజేశారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

పెదపాడు: మండలంలోని పెదపాడు శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పెదపాడు సెయింట్ అగస్టీన్ స్కూల్, కొత్తూరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందించనున్నట్లు గ్రంథపాలకుడు డీ జాన్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలబాలికలకు క్రీడా పోటీలు

ఉంగుటూరు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉంగుటూరు జిల్లా పరిషత్ హైస్కూలు-1, 2, 3 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వివిధ రకాలు పోటీలు శనివారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, పరుగు, కబడ్డీ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు 20వ తేదీన నిర్వహించనున్న ముగింపు సభలో సర్టిఫికెట్లు, బహుమతులు పంపిణీ చేశారు. ఆటల పోటీల నిర్వహణను హెచ్‌ఎంలు పెద్దిరాజు, ఎం హరికృష్ణ, ఎం శివయ్య పర్యవేక్షించారు.

ధాన్యం కొనుగోలులో అప్రమత్తత అవసరం



పెదపాడులో ఉద్యోగులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్

పెదపాడు: ధాన్యం కొనుగోలులో వీపీఏలు అప్రమత్తతతో వ్యవహరించాలని పెదపాడు మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెదపాడు మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులు, ఉద్యానశాఖ సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెదపాడు మండలంలోని వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు పర్యవేక్షణాధికారుల నియామకం

పెదపాడు: పెదపాడు మండలంలో ధాన్యం కొనుగోలుకు స్టోడియన్ అధికారులను నియమించినట్టు పెదపాడు తహసీల్దార్ జీ విజయ్‌కుమార్ రాజు తెలిపారు. కొక్కిరపాడులో దుర్గా రైస్‌మిల్‌కు వీఆర్వోలు సాయల వెంకటేశ్వరరావు, షేక్ సాహెబ్, కొక్కిరపాడులోని గోపాలకృష్ణ రైస్‌మిల్‌కు వీఆర్వోలు పుట్టా అజయ్‌బాబు, రాగాల కృష్ణ, ఏపూరులోని సాయి కృష్ణ రైస్ మిల్‌కు వీఆర్వో కిష్టవరపు వెంకటేశ్వరరావు, షేక్ సాహెబ్, ఏపూరులోని సాయి రైస్ మిల్‌కు జీ కోటేశ్వరరమ్మ, కృష్టారపు వెంకటేశ్వరరావు, సత్యకృష్ణ రైస్ మిల్‌కు బెవర వెంకటేశ్వరరావు, గుడివాక సాంబశివరావు, షేక్ కరీముల్లాతో పాటు పర్యవేక్షణ అధికారిగా తహసీల్దార్ జీ విజయకుమార్ రాజును నియమించారు. దీంతో పాటు వట్లూరులోని శ్రీ సాయి ప్రకాష్ రైస్‌మిల్, శ్రీ సాయి వెంకట రమణ ఆగ్రో టెక్‌కుకు డీ రవికుమార్, ఆర్‌ఏఎస్ఆర్ చంద్రమూర్తి (రాంబాబు), కొత్తూరులోని శ్రీ వసంతం రైస్‌మిల్‌కు కే నటరాజన్‌దాసు, ములపర్తి అరుణ్‌కుమార్, వేంపాడులోని శ్రీ వాసవి ట్రేడింగ్ కంపెనీ వేంపాడుకు రాగాల కృష్ణ, పుట్టా అజయ్‌బాబు, కొక్కిరపాడులోని శ్రీ వెంకట లక్ష్మి మోడరన్ రైస్‌మిల్‌కు సీఎస్‌డీటీ ఆకుమర్తి ప్రమోద్‌కుమార్, బీ శివనాగకృష్ణ, పీఎస్ఆర్ రైస్‌మిల్‌కు ఆట్రగడ్డ శ్రీనివాస్, అనకాపల్లి నర్సింహరావు, వట్లూరులోని శ్రీ వెంకట సాయి ఎంబీ అండ్ ఆర్ఆర్ఎమ్ మిల్‌కు అనకాపల్లి నర్సింహరావు, మరీదు శ్రీనివాసరావుతోపాటు పర్యవేక్షణాధికారిగా మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్‌ను నియమించారు.

గంగాధరరావు కుటుంబానికి ఎమ్మెల్యే కొఠారు పరామర్శ



సున్నా గంగాధరరావు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: పోతునూరు శివారు ఉండ్రాజవరంలో గౌరీదేవి నిమజ్జనం సందర్భంగా అదుపుతప్పి కాలుజారి చెరువులో మునిగిపోయిన రైతు నాయకుడు సున్నా గంగాధరరావు (50) మృతి చెందాడని సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి శనివారం ఉదయం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గంగాధరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, ఎంపీటీసీ సున్నా నరేష్, ఫణి, సుధీర్ తదితరులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏటా ఉండ్రాజవరంలో గౌరీదేవి ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు. చెరువులోకి జారిన ఘటనలో గంగాధరరావు మృతి చెందడం, ఇద్దరు మహిళలు గాయపడటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గంగాధరరావు కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం త్వరితగతిన బాధిత కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండల నాయకులు నిట్టా గంగరాజు, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీ ప్రసాద్ (బజ్జి), సర్పంచ్ బోదుల స్వరూప్, రిటైర్డ్ హెచ్‌ఎం రంగారావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఫొటోగ్రఫీ పితామహుడు డాగూరే సేవలు చిరస్మరణీయం



భీమడోలులో డాగూరే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

భీమడోలు: ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే ప్రపంచానికి సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు సంత మార్కెట్ వద్ద భీమడోలు సర్కిల్ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లూయిస్ జాక్విస్ మండే డాగూరే 236వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భీమడోలులోని లూయిస్ జాక్విస్ మండే డాగూరే, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డి.శ్రీరామ్, గౌరవ అధ్యక్షుడు పిల్లి బ్రహ్మారావు మాట్లాడుతూ డాగూరే సేవలు చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పీవీఆర్ మూర్తి, ఏవీ రంగారావు, లీలా కృష్ణ, రాము, భీమడోలు, దెందులూరు, ద్వారకాతిరుమల మండలాల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

దెందులూరు: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యా, క్రీడల్లో ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు నిరంతరం కృషి చేయాలని నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ డీ.రజిత అన్నారు. శనివారం కొవ్వలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలన- బాలలు, యువత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన- బాలలు, యువత పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శర్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి అన్నపూర్ణ, ఉపాధ్యాయులు శివరాణి తదితరులున్నారు.



